విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 298 | శనివారం 7 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 298 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 SATURDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

## పవన్ ఎఫెక్ట్ -ఏపీ సర్కార్ సిట్ ఏర్పాటు-ఉత్తర్వులు జారీ




అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్ కనిపిస్తోంది. తాజాగా కాకినాడ పోర్టుకు వెళ్లి రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్న పవన్ కళ్యాణ్.. తీవ్ర విమర్శలు చేశారు. కాకినాడ పోర్టు భద్రతతో పాటు రేషన్ బియ్యం అక్రమ రవాణానూ ప్రశ్నించారు. అక్కడ తనకు సహకరించని అధికారుల తీరుపైనా పవన్ తీవ్రంగా స్పందించారు. దీనిపై ప్రభుత్వం వరుసగా చర్యలకు దిగుతోంది. ఇప్పటికే కాకినాడ పోర్టుపై సీఐడీ దర్యాప్తుకు ఆదేశించిన ప్రభుత్వం .. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది.కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిపోతున్న నేపథ్యంలో పోలీసులు, ఇతర శాఖలు ఇప్పటికే పలు కేసులు నమోదు చేశాయి. వీటిని ఉమ్మడిగా దర్యాప్తు చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఓ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లాల్లో రేషన్ బియ్యంపై నమోదైన కేసుల్ని దర్యాప్తు చేసేందుకు ఈ సిట్ పనిచేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే 13 కేసుల వివరాలను కూడా జీవోలో ఇచ్చారు. విదేశాలకు అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యంపై పౌర సమాజంతో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి తరచుగా వస్తున్న ఫిర్యాదుల మేరకు ఈ సిట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. వీటిపై ఇప్పటికే వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన 13 కేసుల దర్యాప్తు కోసం ఆరుగురు పోలీసు అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. ఇందులో సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్, సీఐడీ ఎస్పీ ఉమా మహేశ్వర్, డీఎస్పీలు అశోక్ వర్ధన్, బాలసుందర రావు, గోవిందరావు, రత్తయ్య ఉన్నారు. ఈ సిట్ ను అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. 15 రోజుల్లో ఈ సిట్ తమ నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలన్నారు.

## ఏపీలో ఇంటర్ పరీక్షల ముహూర్తం ఖరారు..

అమరావతి: ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ దాదాపు ఖరారైంది. పరీక్షల నిర్వహణ పైన అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని అధికారుల ప్రతిపాదన చేసారు. మార్చి 10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ ప్రతిపాదించారు. ఇప్పటికే పరీక్షా ఫీజుల గడువు ముగియటంతో తాజా ప్రతిపాదనల పైన చర్చించిన తరువాత ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోనుంది .ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల దాదాపు సిద్దమైంది. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటి నుంచి నిర్వహించేందుకు అధికారులు ప్రతిపాదనలు సమర్పించారు. ఇంటర్మీడియట్ విద్యామండలి పరీక్షల షెడ్యూల్ ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించింది. ఈ ప్రతిపాదనల పై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అధికారుల సూచనలకు ఆమోద ముద్ర వేస్తే మార్చి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతాయి. అధికారులు ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే మార్చి 1 నుంచి 20 వరకూ నిర్వహించనున్నారు. పర్యావరణం, మానవ విలువలు-నైతికత



పరీక్షలు ఫిబ్రవరి 1, 3 తేదీల్లో నిర్వహిస్తారు. ఫిబ్రవరి 10 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు జగరనున్నాయి. ఈ తేదీల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని తమ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. నవంబర్ 21వ తేదీతో ఇంటర్ ఫీజుల చెల్లింపు గడువు ముగిసింది. రూ.1000 ఆలస్య రుసుముతో ఇచ్చిన గడువు డిసెంబర్ 5వ తేదీతో ముగిసింది. వచ్చే వారం ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ను అధికారికంగా ప్రకటించనున్నారు.

## నెల్లూరులో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ

అమరావతి: నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ చెప్పారు. వచ్చే ఏడాది మార్చిలోగా పార్కులు, సెంట్రల్ డివైడర్లను అందంగా ముస్తాబు చేస్తామని తెలిపారు. కొత్తగా 16 పార్కులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన దాతల సహకారాన్ని కూడా తీసుకుంటామని... దాతలు పార్కులను దత్తత తీసుకోవాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామని చెప్పారు.ఐదేళ్ల పాటు జగన్ అరాచక పాలన చేశారని, నియం తలా పాలించారని... జగన్ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారని నారాయణ అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిం చడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించి ందని చెప్పారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## అవసరమైతే సుప్రీంకోర్టు వరకూ..!



2వ పేజీలో

అమరావతి: అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఘాటు విమర్శలు చేశారు. అందులో పోస్ట్ అవుతున్న సమాచారంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనితో పాటు ఓ యూట్యూబ్ ఛానల్‌పైనా గుంటూరు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు వెస్ట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నూరి ఫాతిమాతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు, సీమరాజా అనే పేరుతో యూట్యూబ్‌లో అసభ్య పదజాలంతో దూషిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.తెలుగుదేశం పార్టీ అధికారిక ఎక్స్ అకౌంట్ నుంచి జగన్‌పై చాలా అభ్యంతరకరంగా పోస్టులు పెట్టారని అంబటి రాంబాబు అన్నారు. వాటిని విలేకరులతో చూపించారు. యూట్యూబ్‌లో సీమరాజా అనే వ్యక్తి వైసీపీ కండువా వేసుకుని పచ్చి బూతులు మాట్లాడుతున్నాడని,

## రఘురామకు బంపర్ ఆఫర్-ప్రోటోకాల్ పెంచిన చంద్రబాబు..!



అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కనుమూ రు రఘురా మకృష్ణంరాజుకు కూటమి సర్కార్ లో అంతకంతా మర్యాదలు దక్కుతున్నాయి. గత ఎన్నగల సమయ ంలో టీడీపీలో చేరి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుని, ఉండి నుంచి గెలిచిన రఘురామకృష్ణం రాజుకు తాజాగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పదవి కూడా దక్కింది. అంతటితో ఆగకుండా ఆయనకు మరో ఆఫర్ ఇస్తూ సీఎం చంద్ర బాబు నిర్ణయం తీసుకున్నారు.ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా గత బడ్జెట్ సమావేశాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రఘురామకృష్ణం రాజుకు కేబినెట్ మంత్రి హోదా కల్పిస్తూ సీఎం చ ంద్ర బాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మే రకు ఆయన్ను కేబినెట్ మంత్రి హో దాతో సమానంగా పరిగణిం చాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు సీఎ ంవో రాజకీయ వ్యవహారాల కార్యదర్శి సురేశ్ కుమార్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇకపై రఘు రామను మంత్రు లతో సమానంగా పరిగణించాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం రఘు రామరాజుకు ఇలా కేబినెట్ మంత్రి హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన డిప్యూటీ స్పీకర్ గా ఉన్నంతకాలం ఈ కేబినెట్ మంత్రి హోదా వర్తిస్తుందని కూడా తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా అధికారిక ఉత్తర్వుల సవరణ కూడా అవసరం లేదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడిన రఘురామకు మంత్రి పదవి లేదా స్పీకర్ ఇస్తారని అంతా భావించారు. కానీ కూటమిలో పదవుల పంపకాల్లో ఆయనకు నిరాశ తప్పలేదు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు కేబినెట్ హోదా కూడా ఇచ్చారు.

## జాతీయ స్థాయిలో పవన్ ఫార్ములా సత్ఫలితాలు: గుర్తించిన కేంద్రం

అమరావతి:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది.ఈ క్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల మంత్రిత్వ శాఖలను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో కూడా గ్రామసభలను నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 13,326 పంచాయతీలు ఉండగా.. వాటన్నింట్లోనూ ఒకేరోజు ఒకేసారి గ్రామసభలను నిర్వహించేలా పవన్ కల్యాణ్ చర్యలను తీసుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభలను నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. దీనికి అవసరమైన విధి విధానాలపై ఆయన ఆయా మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో



పలుమార్లు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి పవన్ కల్యాణ్ అనుసరిస్తోన్న ఫార్ములా సత్ఫలితాలను ఇస్తోంది. నాలుగు పంచాయతీలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. అత్యుత్తమ పనితీరును కనపరిచిన పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జాతీయ స్థాయి పురస్కారాలకు ఈ నాలుగు ఎంపిక అయ్యాయి. దీన్ దయాళ్ ఉపాధ్యాయ సశక్త్ వికాస్ పురస్కార్ కింద ఈ అవార్డులను అందజేస్తోంది.హెల్త్ కేటగిరీలో చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని బొమ్మ సముద్రం, సమృద్ధిగా నీటి వనరులు ఉన్న పంచాయతీల విభాగంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని న్యాయంపూడి, క్లీన్ అండ్ గ్రీన్‌లో అదే జిల్లాలోని తగరంపూడి, సామాజిక భద్రతలో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ల పంచాయతీలు ఎంపికయ్యాయి.ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇతర సిబ్బందిని అభినందించారు. సమీకృత అభివృద్ధిని సాధిస్తున్నామనడానికి ఈ పురస్కారాలే నిదర్శనమని అన్నారు. ఉన్నతాధికారులు మొదలుకుని గ్రామీణ స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయడం వల్లే ఇది సాధ్యపడిందని ప్రశంసించారు.

## ఏపీకి హెచ్చరిక.... బంగాళాఖాతంవైపు కదులుతున్న మూడు తుపాన్లు



అమరావతి:అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి పశ్చిమ దిశగా కదులుతోంది. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు విశాఖపట్నం వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో రెండురోజుల్లో దీనిపై పూర్తిస్థాయిలో స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సాధారణ వర్షాలేకానీ భారీ వర్షాలు లేవని పేర్కొన్నారు. అయితే హిందూ మహా సముద్రంతోపాటు ఆగ్నేయ ఆసియాలో మూడు తుపాన్లు ఉన్నట్లు వెల్లడించారు. ఈ మేఘాలన్నీ బంగాళాఖాతంవైపు కదులుతుండటంతో తుపానుకు అవకాశం ఏమైనా ఉందేమో చూడాలని అధికారులు చెబుతున్నారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, అనంతపురం, నంద్యాల, ప్రకాశం, పల్నాడు, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, కోనసీమ, అల్లూరి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణం కేంద్రం తెలిపింది. అయితే తెలంగాణకు మాత్రం ఎటువంటి వర్ష సూచనలు లేవు. చలి మాత్రం తీవ్రంగా ఉంటోంది. రాత్రివేళ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు. ఈనెల మొదటివారంలో భారీ వర్షాలు కురుస్తాయనే ఉద్దేశంతో ఏపీలోని అన్నదాతలు పంట కోతలను వేగంగా పూర్తిచేశారు. వాస్తవానికి జనవరిలో పంట చేతికి వస్తుంది. అకాల వర్షాల వల్ల ధాన్యంలో తేమశాతం అధికంగా ఉంది. ఏపీ ప్రభుత్వం తేమ శాతం 25 వరకు ఉన్నప్పటికీ వీటిని కొనుగోలు చేసి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయనుంది.శాటిలైట్ అంచనాల ప్రకారం రాయలసీమలో చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీలంకకు తూర్పువైపున ఒక అల్పపీనడం ఏర్పడటానికి అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఏపీలో గంటకు 10 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయి. తెలంగాణలో అయితే గంటకు 5 కిలోమీటర్ల వేగంతో వీస్తాయి. తెలంగాణలో పగటి ఉష్ణోగ్రత 29 డిగ్రీలు, ఏపీలో 32 డిగ్రీలు, తెలంగాణ లో రాత్రివేళ 22 డిగ్రీలు, ఏపీలో 24 డిగ్రీలుగా ఉంటుంది. తేమ శాతం మాత్రం ఏపీలో 60 నుంచి 80 శాతం వరకు, తెలంగాణలో 60 నుంచి 70 శాతం వరకు ఉండనుంది.

## భారత సరిహద్దులో టర్కిష్ డ్రోన్లను మోహరించిన బంగ్లాదేశ్.. ఇండియా హై అలెర్ట్

అమరావతి: పశ్చిమ బెంగాల్ సమీపంలోని సరిహద్దుల్లో టర్కీ తయారీ డ్రోన్లను బంగ్లాదేశ్ మోహరించిందన్న సమాచారంతో భారత్ అప్రమత్తమైంది. సరిహద్దుల వద్ద నిఘాను పెంచింది. షేక్ హసీనా ప్రభుత్వ పతనం తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో తీవ్రవాద కార్యకలాపాలు పెరిగినట్టు ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. భారత సరిహద్దు సమీపంలో టర్కీ తయారీ 'బైరాక్టర్ టీబీ2 మానవరహిత వైమానిక వాహనాల (యూఏవీలు)ను మోహరించినట్టు వచ్చిన నివేది కలను ఆర్మీ వర్గాలు ధ్రువీకరిస్తున్నాయి. దేశంలోని ప్రస్తుత అస్థిర పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్న ఉగ్రవాద గ్రూపులు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు భారత్‌లోకి చొరబడుతున్నట్టు సమాచారం. హసీనా బహిష్కరణ తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో భారత వ్యతిరేక అంశాలు పెరిగాయని, ఈ నేపథ్యంలో భారత సరిహద్దుల వద్ద



అధునాతన యూఏవీ మోహరింపుతో నిఘా అవసరమని సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి ఒకరు తెలిపారు.

# ఎడిటోరియల్

## నియంతృత్వానికి చెంపపెట్టు!

ప్రజావ్యతిరేకత పెల్లుబికినప్పుడు పాలకులు దాని మూలాలను వీక్షించి, సమస్యలను పరిష్కరించటంపై దృష్టి పెట్టటం ప్రజాస్వామికం. అందుకు భిన్నంగా అసహనం పెంచుకొని, నియంతృత్వ ధోరణులకు కోరలు తొడగటం అప్రజాస్వామికం. దాదాపు రెండేళ్లగా గొంతెత్తుతున్న ప్రజా నిరసనలను, ప్రతిపక్షాల ఘోషను పట్టించుకోని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ అహంకారపూరిత వైఖరి ఔ% ఇప్పుడు అతడి పదవికే ఎసరు పెడుతోంది. మంగళవారం సాయంత్రం అతడు ఆకస్మికంగా తీసుకున్న సైనిక పాలన నిర్ణయంపై దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురై, లక్షలాదిగా వీధుల్లోకి వచ్చారు. తక్షణం ఆ నిరంకుశ ప్రకటనను ఉపసంహరించుకోవాలని గళమెత్తారు. సైనిక దళాల అవరోధాలను అధిగమించి, పార్లమెంటు సభ్యులు రాత్రంతా సభలో చర్చించి, ఆ నియంతృత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేశారు. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ, ఇంకో నాలుగు చిన్న పక్షాలతో పాటు అధికారిక పార్టీకి చెందిన 18 మంది సభ్యులూ అధ్యక్షుడి ప్రకటనకు వ్యతిరేకించారు. దీంతో, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే దక్షిణ కొరియా సైనిక పాలన కోరల నుంచి బయటపడింది.

1953 నుంచి అమెరికా చెప్పుచేతల్లో నడుస్తున్న దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ శుష్కించుకుపోతోంది. పెరిగిన ధరవరలకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. పరస్పర రక్షణ ఒప్పందం పేరుతో అమెరికా సైనిక దళాలు 70 ఏళ్ల నుంచి దక్షిణ కొరియాలో తిష్ట వేసుక్కూర్చొన్నాయి. దాంతోపాటు అమెరికా ఆర్థిక విధానాలకు అనుగుణంగానే దక్షిణ కొరియా నడుస్తోంది. అమెరికా సైన్యంతోనూ, సహకారంతోనూ తమ దేశం గొప్పగా రాణిస్తున్నట్టు దక్షిణ కొరియా పాలక పక్షాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. దీనికి భిన్నంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు యూన్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మరింత క్షీణించాయి. 2022లో 0.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో అధ్యక్షుడిగా ఎన్నికైన యూన్ రెండేళ్లు తిరక్కముందే ప్రజామోదాన్ని కోల్పోయాడు. 2024 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అతడి పీపుల్స్ పవర్ పార్టీ 300 స్థానాలకు గానూ 114 స్థానాలను మాత్రమే పొందింది. ప్రధాన ప్రతిపక్షం డెమోక్రటిక్ పార్టీ 156 స్థానాలు సాధించింది. అప్పటినుంచి పార్లమెంటులో అధ్యక్షుడి వైఫల్యాలపై నిలదీయడం పెరిగింది. పార్లమెంటు బయటా ఉద్యోగ, కార్మిక ఉద్యమాలు ఊపందుకున్నాయి. వైద్య రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్లు గత ఫిబ్రవరిలో సమ్మె బాట పట్టారు. తక్షణం సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే- 18 వేల పౌన్ల జరిమానా, మూడేళ్ల జైలుశిక్ష విధిస్తామంటూ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ప్రజాసమస్యలపై అధ్యక్షుడి స్పందనకు ఇదొక ఉదాహరణ మాత్రమే! అన్ని రంగాల ఆందోళనలూ, అభ్యర్థనల పట్ల ఇదే నిరంకుశ వైఖరి కొనసాగింది. నిత్యావసరాల ధరలు నాలుగైదు రెట్లు పెరిగినా ఎలాంటి ఉపశమన చర్యలూ చేపట్టలేదు. ఉల్లి ధరలు భారీగా పెరిగి, ఏప్రిల్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఒక ప్రచారాస్త్రంగా మారింది. అధిక ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే- యూన్ అమెరికాను సంతృప్తపరచటానికి 30 వేల కోట్ల డాలర్ల వ్యయంతో కూడిన అంతరిక్ష సైనికీకరణ ప్రాజెక్టును చేపట్టాడు. దీనిపై ప్రజల్లో, కార్మికుల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి.ఈ నేపథ్యంలో పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సంక్షేమ రంగానికి భారీగా నిధుల కోత పెట్టిన ఈ పద్దును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని స్పష్టం చేశాయి. దీంతో, అధ్యక్షుడు నిరాధారమైన నిందలు మోపాడు. ప్రతిపక్షాలు ఉత్తర కొరియాతో జత కట్టి, దేశద్రోహానికి పాల్పడుతున్నా యంటూ ఎదురుదాడికి దిగాడు. సైనిక పాలన విధించి, ప్రజాస్వామ్యం పీక నులమాలని చూశాడు. ప్రజలూ, ప్రజాప్రతినిధులూ వెంటనే స్పందించి, ఆ నియంతృత్వాన్ని తిప్పికొట్టారు. ఎలాంటి నిబంధనలూ పాటించకుండా ఏకపక్షంగా సైనిక పాలన అస్త్రాన్ని ప్రయోగించిన అధ్యక్షుడు యూన్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. మరోవైపు యూన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకుంటే దేశవ్యాప్త సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ప్రజాభీష్టాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలకు పోతే- ఎలాంటి గతి పడుతుందో యూన్ ఒక ఉదాహరణగా నిలవబోతున్నాడు!

## ఆదర్శపురుషుడుఅంబేద్కర్



**రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లి డిసెంబర్6** గురువారం లక్కీరెడ్డిపల్లెలో భారతరత్న భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి ని బిసి వేదిక ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భముగా బిసి నాయకులు విజయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు అట్టడుగు వర్గాల అభివృద్ధికోసం అంటరానితనం రూపుమాపేందుకు కృషి చేసి అహర్నిశలు పోరాడి అండగా నిలిచారన్నారు బలహీనవర్గాలవారికి కూడా నాయకత్వం వహించివారికి దశ దిశ మార్గాలను చూపించారు అన్నారు ఈకార్యక్రమంలో బిసి నాయకులు విజయభాస్కర్, రామచంద్రయ్య,హరినాధ పురుషోత్తం,చంద్రయుడు, రాకేష్, దివ్య మొదలగువారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

## స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్

### 29 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం

### రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి, డిసెంబర్ 6: రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 29 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు.శుక్రవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి సంబంధించి ఆసుపత్రి వైద్యాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... అన్నమయ్య నూతన జిల్లాలో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య నూతన జిల్లాకు 29 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని ఈ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు మరియు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



రామసముద్రం.రాయల్ జర్నలిజం డిసెంబర్ 6: మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, స్త్రీల కోసం పోరాడిన మహనీయుడు బి. ఆర్. అంబేద్కర్ అని మాలమహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప అన్నారు. శుక్రవారం స్థానిక చెక్పోస్ట్ అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేసి జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఆయన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా జీవించే వుంటారని తెలిపారు. దేశ తలరాత వంటి రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. పేదరికం, అంటరానితనంలో జీవించిన ఆయన నేడు దేశ ప్రజలచే నీరాజనాలు అందుకుంటున్నారని వివరించారు. దళితుల ఆత్మ గౌరవం కోసం, స్త్రీ ల హక్కుల పరిరక్షణ కోసం ఆయన ఉద్యమించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆ కాలంలోనే బ్రాహ్మణ స్త్రీని వివాహమాడారని తెలిపారు. అటువంటి మహనీయుడిని మరవరాదని సూచించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను ఆపకుంటే భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈనెల 15వ తేదీ గుంటూరులో జరగబోయే మాల మహానాడు గర్జనను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, బాలాజీ, నారాయణస్వామి, కృష్ణప్ప,బి భాస్కర్,శేషాద్రి,శివ, మాల మహానాడు మాజీ అధ్యక్షుడు అంబరీష్, నరసింహులు, మాల మహానాడు ఉపాధ్యక్షుడు వెంకటేష్,అరికెల పవన్,రాజప్ప, వెంకటరమణ, గంగప్ప,రమణ,ఇంటర్నెట్ గంగాధర, వీరభద్రప్ప, ముత్తన్న,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి-పోతు గుంట రమేష్ నాయుడు

రాయల్ జర్నలిజం రాజంపేట డిసెంబర్ 6:: నేడు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రాజంపేటలోని బైపాస్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ కర్నూలు ఎన్నికల అధికారి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "సామాజిక సమరసత" ఇది మా నినాదం కాదు మా "నిబద్ధత"భారత స్వాతంత్ర్య సమరయోధుడు దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత,ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాతఃస్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.వారి దేశానికి చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ హరి ప్రసాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కోకన్వీనర్ గాదెల శ్రీనివాసులు బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి పాపయ్య బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు బిజెపి నాయకులు సి.వి రమేష్ స్.వి



రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి . మండల తహసీల్దార్ శ్రీనివాసులు



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం డిసెంబర్6: శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలం దప్పేపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి మండల యువ నాయకుడు యనుమల మదనమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవలని మండలంలో అధికంగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, ఫ్రీ హెూల్డ్ , మ్యుటేషన్, 22ఋూ%, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉచ్చుకొని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు.రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించా లన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరి ంచేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి చాలామందికి తెలియదని ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పించి భూ సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని వారికి అవగాహన కల్పించాలని యనమల మదనమోహన్ రెవెన్యూ సదస్సులో తెలిపారు. మండల తహసిల్దార్ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాబోయే రోజుల్లో మండలంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో %ణ=ణూ ్రా. ణ%. సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామస్థాయిలో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి.. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 8 వరకు 31 రోజులు రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఉంటుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలన్నీ పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇకనుంచి భూ సమస్యలపై భాదితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య ను పరిష్కరించాలన్నదే మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బందితోపాటు గ్రామ నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, కిట్టు, గోవిందు వెంకటేష్,కాలవ ఆనంద్, రెడ్డయ్యయాదవ్, రామాంజి యాదవ్, పెద్ద ఓబులేసు, రెడ్డయ్య,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఉపాధ్యాయులు ఇజాస్ మృతి బాధాకరం

**సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయల్ జర్నలిజంరాయచోటి, డిసెంబర్ 6 : రాయచోటి ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు ఇజాస్ ఆకస్మిక మృతి బాధాకరం అని, ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోందని.. రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని మృతుడు నివాసంలో ఇజాస్ కుటుంబ సభ్యులను రాష్ట్ర రవాణా, క్రీడాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించి.. అంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆకతాయి చేష్టలు.. విద్య బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి ప్రాణాలు కోల్పోవడానికి కారణం అవ్వడం బాధాకరం అన్నారు. ఇటువంటి సంఘటనలు విద్యార్థి లోకానికే చెడ్డ పేరు తీసుకువస్తుందన్నారు. ఈ సంఘటనంపై ముఖ్యమంత్రి సీరియస్ గా ఉన్నారన్నారు. ఇజాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని.. ఇజాస్ మృతికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేపట్టి తెలుసుకుంటామన్నారు. ఉర్దూ పాఠాశాల అందరితో ఆప్యాయంగా, మంచిగా మాట్లాడే.. ఒక మంచి ఉపాధ్యాయుని కోల్పోయిందని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పును, తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుకుంటున్నామని తెలిపారు. అంతకు ముందు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫోన్ చేసి మృతుని కుటుంబసభ్యలను పరామర్శించి, అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు.

# అనధికార పార్కింగ్‌కి పరిమితమైన అంబేద్కర్ మార్గ్



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 06 : అధికారుల నిర్లక్ష్యానికో లేక చేతి వాటానికో అమాయకులు బలవుతున్నారాంటు స్థానికులు వాపోతున్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్దగల ఆర్చి కి సమీపాన ప్రతీ నిత్యము సాయంత్రం సమయం వారి ఇష్టాను సారంగా భారీ లారీవాహనాలను నిలుపుకుంటూ లారీ పార్కింగ్ స్థానంగా మార్చేశారు. రైల్వే స్టేషన్ లోపల నుండి వాహన దారులు బయటకు వచ్చే సమయంలో ఆర్చి ని ఆనుకొని అడ్డుగా ఉన్న లారీల వలన రోడ్డు పైన అతివేగంగా వెళ్ళుతున్న వాహనములు కనిపించక ఢీకొన్న ఘటనలు ఎన్నో ఉన్నాయని, ఓ ఉన్నత స్థాయి అధికారి తన క్రింది స్థాయి ఉద్యోగస్తులతో వసూళ్లు చేయించి లారీల వారికి అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. కాసులకు కక్కుర్తిపడి ఆప్రాంతం లో ప్రమాదముల సంఖ్య పెరిగి అమాయకులు ప్రాణాలు



కోల్పోక ముందే ఉన్నత స్థాయి అధికారులు మేల్కొని లారీలు నిలుపుదల చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఓ ప్రజా సంఘంవారు ఈ సమస్యను త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లే యోచనంలో ఉన్నట్లు సమాచారం.





# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

**రెవెన్యూ సదస్సులు పై ప్రజలకు రైతులకు సరైన అవగాహన చేయలేదని రామ సముద్రం పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష..,**




రామసముద్రం. డిసెంబర్ 5 రాయల్ జర్నలిజం.మండల కేంద్రంలోని సచివాలయ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భూ సమస్యల పరిష్కారానికి ఆవరణ ంలో రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నాదని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష అన్నారు.ప్రత్యేక అధికారి డిపిఓ బాలకృష్ణారెడ్డి, తహసిల్దార్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే షాజహాన్ భాష ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా " మీ భూమి- మీ హక్కు" అనే నినాదంతో రెవెన్యూ సదస్సలను ప్రభుత్వం నిర్వహిస్తున్నాదని, అందులో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. రైతే రాజు అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వేల ఎకరాల ప్రజల భూములు అన్యాక్రాంతానికి గురి కావడంతో, రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడానికి "మీ భూమి- మీ హక్కు" అనే కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సలను ప్రతి గ్రామంలోనూ నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ చేసి, అర్జిదారునికి రసీదు ఇవ్వడం జరుగుతు ందన్నారు. 45 రోజుల్లో రైతు సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ రెవెన్యూ సదస్సలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో రైతులకు ప్రజలకు సరైన అవగాహన చేయలేదని ఎమ్మెల్యే దండోరా వేపించి ప్రజలకు సరైన అవగాహన చేయించమని చెప్పిన పంచాయతీ కార్యదర్శి వేపించలేదని ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు ఈ కార్యక్రమంలో సీతారామస్వామి,కృష్ణంరాజు, మాజీ జెడ్పిటిసి శివశంకర్,నాయకులు రాజస్వామి,చిన్ను స్వామి,శివ కుమార్, మట్లవారిపల్లి కృష్ణప్ప, దిగువ హరిజనవాడ బాలాజీ, జై రాజు, గుండ్లపల్లి శివారెడ్డి,రూపేష్ రెడ్డి, ఊలపాడు శ్రీనివాసు లు,సుధాకర్ రెడ్డి,లోకేష్ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి మూగవాడి,జావిద్ భాష,ఎంపీడీవో భాను ప్రకాష్,ఎంఈఓ హేమలత,కరెంట్ ఏఈ మస్తాను,ఏపీవో గౌరీ శంకర్,రెవెన్యూ సిబ్బంది,అన్ని పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది,రైతులు ప్రజాప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం

**తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

రాయల్ జర్నలిజం వీరబల్లి డిసెంబర్ 6: ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శు క్రవారం వీరబల్లి మండలంలోని దిగువరాచపల్లి, వంగిమళ్ళ గ్రామ పంచాయతీలలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన బీజేపీ, జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిందంటూ ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పల్లె పండుగ పేరుతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, ఎంపీడీవో యస్.నూర్జహాన్, ఏఈలు నాగూర్ మీరా, ఇర్ఫాన్, సొసైటీ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, చిన్నమల్లయ్య యాదవ్, వార్డు మెంబర్లు సలీం, రామాంజులు, రఫీ, టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, శంకర్ రెడ్డి, నాగభూషణం యాదవ్, బీజేపీ మండల కన్వీనర్ నరేంద్ర, జనసేన నాయకులు గుగ్గిళ్ళ వెంకటేష్, ఛాన్ బాష, సుబ్బరాయుడు, భాషు, వెంకటరమణ, మాజీ సర్పంచ్ లు రాయవరం రఫీ, వెంకట్రామరాజు, భాస్కర్ రాజు, నేతి రమేష్ బాబు, నందకుమార్ నాయుడు, పెద్దివీడు ఈశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, సిద్దిరాజు, నాగప్పనాయుడు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లాలో దళితులకు ఎక్కడా అన్యాయం జరగరాదు
- అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి
- ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయల్ జర్నలిజం రాయచోటి, డిసెంబర్ 6:- జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై అన్యాయంగా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అనే కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో జరిగినట్లు ఈ ప్రభుత్వంలో ఎవరిపైనా ఎటువంటి దాడులు జరగవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలను 3.60 కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా నాక్ పిన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో సిఎస్ఆర్ గ్రాంట్ ద్వారా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రామాలకు స్వచ్ఛమైన శుద్ధి జలాలు ప్రజలకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం చోటు చేసుకోకుండా చూడాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసు కుంటామని మంత్రివర్యులు తెలిపారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అన్నమయ్య జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సమస్య తిరిగి పునరావృతం కాకూడదని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఏడిద సంగమేశ్వరంలో సుబ్బారాయుడు షష్టి మహోత్సవం



మండపేట( రాయల్ జర్నలిజం ) మండపేట మండలం ఏడిద లో ప్రసిద్ధి చెందిన శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారం జరిగే సుబ్బారాయుడు షష్టి మహోత్సవం కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది ఇక్కడి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. పురాతన చరిత్ర ఇది అతి పురాతనమైన ఈ దేవాలయం.చాళుక్యుల కాలంలో ఉచ్ఛస్థితిలో ఉన్నట్లు, తరువాత కాలక్రమేణా ప్రాభవం తగ్గి 14వ శతాబ్దం నాటికి శివలింగం ఒకటే మిగిలినట్లు చెబుతారు. రాజమహేంద్రవరంని పాలించిన అనవేమారెడ్డి మంత్రి బెండపూడి అన్నయామాత్యుడు క్రీ.శ.1424-1426ల మధ్య ఈ ఆలయాన్ని పునరుద్ధరణ చేశాడని ఆధారాలు ఉన్నాయి.ఈ ఆలయం గురించి శ్రీనాథుడు తన భీమఖండంలో పేర్కొన్నాడు. ఇక్కడి స్థలపురాణం ప్రకారం ఈ ప్రదేశం తుల్య, సప్త గోదావరుల సంగమం కావడం వల్ల ఈ ఆలయం సంగమేశ్వరం గా ప్రసిద్ధి చెందింది . ఇక్కడ శ్రీ సంగమేశ్వరలింగం ను స్వయంగా ఇంద్రుడి ప్రతిష్ట అని పురాణ ఆధారాలు ఉన్నాయి. అగస్త్య మహాముని మేరు పర్వతం పొగరు అణచి దక్షిణ దేశాలకు వచ్చినప్పుడు తాను వచ్చిన దారిలో కదంబ వృక్షం విత్తనాలను నాటుకుంటూ వచ్చారని ప్రతీతి. ఇక్కడ ఎక్కువగా కదంబ వృక్షాలు కనిపిస్తుంటాయి.భరద్వాజ , తుల్య భాగ నదుల అంతర్వహిక సంగమం ఈ సంగమేశ్వరం గా పేర్కొంటారు.త్రివేణి సంగమంగా కూడా ప్రసిద్ధి.ఇక్కడ ఉన్న కోనేరు లో మహా మునులు పుణ్య స్నానాలు ఆచరించే వారని చెబుతారు. శ్రీ రామచంద్రమూర్తి వనవాసం చేసిన సమయంలో ఈ క్షేత్రాన్ని దర్శించారని చరిత్ర కారులు పేర్కొంటారు. ఇక్కడ ఉన్న శ్రీ రామ పాదాలు ఆధారంగా చరిత్రకారులు శ్రీరామచంద్రమూర్తి బస చేసినట్లు చెబుతారు. ఇక్కడ మహర్షులు తపస్సు చేసిన ప్రదేశంగా పురాణ కథలు ఉన్నాయి.సంగమేశ్వర క్షేత్రం లో మరెక్కడా కనిపించని విధంగా కదంబ వృక్షాలు ప్రత్యేకంగా ఉంటాయి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ సంగమేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం కు భక్తులు అధిక సంఖ్యలో వస్తూఉంటారు. ఈ ప్రాంతంలో షష్టి మహోత్సవాలు సంగంలో వైభవంగా నిర్వహిస్తుంటారు.దీంతో షష్టి సందడి సంతరించుకుంది.

# అంబేద్కర్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్సీ తోట



మండపేట( రాయల్ జర్నలిజం ) అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలో శుక్రవారం వైసీపీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డులోని కరాచీ సెంటర్ లో మహనీయుల విగ్రహాల జంక్షన్ వద్ద విగ్రహాల కమిటీ సభ్యులు పాలమాల సత్తిబాబు, సన్నాల ధనరాజ్, ముమ్మిడివరపు బాపిరాజు, కనికెళ్ళ ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ (రాజబాబు) లు ఘన నివాళులు అర్పించారు. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తోట పూలమాల వుంచి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోని లేని విధంగా రాజ్యాంగం రచించి మన దేశానికి మహా గ్రంధాన్ని కానుకగా అందించిన మేధావి అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన పుట్టుక, మరణంను దేశ ప్రజలు ఎల్లకాలం స్మరించుకుంటూనే ఉంటారని అన్నారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్యాలు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా ప్రసాదించారని కీర్తించారు. అనేక మంది గొప్ప గొప్ప స్థాయిలకు ఎదగడానికి కారణం ఆయనేనన్నారు. అటువంటి మహనీయుని జయంతి వర్ధంతిల రోజున నీరాజనాలు అర్పించి స్మరించుకోవడం దేశంలోని పౌరులందరి బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, 30 వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, షేక్ అండ్ షేక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, పార్టీ నాయకులు పెంకే గంగాధర్, పెంకే వెంకట్రావు, యరమాటి వెంకన్నబాబు, జొన్నపల్లి సత్తిబాబు, విప్పర్తి సింహాచలం, గునిపే శ్యామ్ సుందర్, పెనుముచ్చి సుకుమార్, మొండి మురళి, గనిపే ఆనంద్, వాసిరెడ్డి అర్జున్, చిలుకూరి బుజ్జి, సంతస విశ్వాస్ కుమార్, దుగ్గిరాల రాంబాబు, మల్లువలస గణపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే కాకినాడలోబియ్యం మాఫియా

## వైసీపీ దొంగలకు భరోసా కే జగన్ యాత్ర: ఎమ్మెల్యే కొండబాబుఆరోపణ



కాకినాడ, (రాయల్ జర్నలిజం ): గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యంను తరలించారని, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) ఆరోపించారు. ఈ రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారి అప్పటి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,అతని తండ్రి భాస్కర్ రెడ్డి, తమ్ముడు వీరభద్రారెడ్డిలలని తెలిపారు. వీరికి సహకరించింది అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు.ద్వారంపూడి ఎమ్మెల్యే గాను, భాస్కర్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ గాను, వీరభద్రారెడ్డి రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాను, ఈ బియ్యం మాఫియా నిర్వహించారని వనమాడి ఆరోపించారు. రేషన్ బియ్యం అందించే వాహనాలు ద్వారా వీటిని సేకరించి విదేశాలకు తరలించారన్నారు. శుక్రవారం ఉదయం కాకినాడజిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వనమాడి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. కాకినాడ నగరంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అక్రమాలు, అరాచకాలు చేశారన్నారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన రు.ద్వారంపూడి అధికారంలో ఉండగా అతనిపై ఏ విధమైన కేసులు పెట్టేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. ద్వారంపూడి చేసిన అక్రమాలను నాడు ఆరోపిస్తే ఇప్పుడు ఆధారాలతో సంబంధిత అధికారులకు అందించామని అతనిపై చర్యలు ఉంటాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 30 వేలు ఇచ్చామని చెప్పుకున్న వాటిలో కనీసం 3వందల ఇళ్లను కూడా పూర్తి చేయలేని అసమర్థ పాలనని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని శాఖల నిధులను దుర్వినియోగం చేశారని ప్రస్తుతం ఆ శాఖలకు మంత్రుల ఉన్న వారు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ మాజీ సీఎం జగన్ వైసీపీకి చెందిన దొంగలకు భరోసా, ధైర్యం చెప్పేందుకే యాత్ర చేపడుతున్నారని ఎద్దేవా చేశారు . జగన్ చేసే యాత్ర తొలుత కాకినాడ నుంచే ప్రారంభిస్తే, ద్వారంపూడి చేసిన అక్రమాలు ఏమిటో బయటకు తెలుస్తాయన్నారు. నాడు బియ్యం వ్యాపారం చేసుకుంటాం మేము కింగ్ లం అని,ద్వారంపూడి ప్రస్తుతం మేము చాలా చిన్న వాళ్లమంటూ చెప్పి తన భేలాతనాన్ని బహిర్గతం చేసుకున్నారన్నారు. అక్రమాలకు వినియోగించుకున్న కాకినాడ పోర్టును తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో మంచి పేరు ప్రఖ్యాతలు నిలుపుతామని ఎమ్మెల్యే వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ, నాయకులు తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తంతో గీసిన చిత్రానికి సదా.. ఫిదా: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



అనపర్తి ( రాయల్ జర్నలిజం ) తనపై ఉన్న అభిమానంతో తన రక్తాన్ని చిందించి చిత్రాన్ని గీసి నా చిత్తాన్ని దోసుకున్న అనకాపల్లి జగదీష్ ప్రేమాభిమానానికి తాను సదా ఫిదా నయ్యానని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. లక్ష్మినరసాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు అనకాపల్లి జగదీష్ తన రక్తం తో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చిత్రాన్ని గీసి పటంగా తయారు చేసి అభిమానంతో ఆయనకి అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే పై విధంగా స్పందించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రుధిర చిత్రం నాపట్ల జగదీష్ కున్న ప్రేమాభిమానంగా గుండెల్లో దాచుకుంటానన్నారు. గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు, లక్ష్మీనరసాపురం గ్రామ జనసేన నాయకులు సోముల చేతుల మీదుగా అనకాపల్లి జగదీష్ ఆ చిత్ర పటాన్ని అందించారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహనీయుడు అంబేద్కర్

## అంబేద్కర్ వర్థంతి వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు సిటి,,రాయల్ జర్నలిజం డిసెంబర్ 6 :ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలవారు ముందుకు తీసుకెళ్లాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు 3వ డివిజన్ నవాబ్‌పేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న మదర్ థెరీసా విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత్ ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం నేటికి అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే చంటి పిలుపునిచ్చారు. అలాగే ఆ ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే చంటి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే చంటి దృష్టికి తీసుకురాగా,, ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ఫాస్టర్ విజయ్‌పాల్‌ను ఆయన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, జాలా సుమతి, కార్పొరేటర్ బొద్దాని అఖిల, నాయకులు జాలా బాలాజీ, బొద్దాని శ్రీనివాస్, లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు అంబేద్కర్

## నివాళర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి(రాయల్ జర్నలిజం )భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన ఆశయాలు కొనసాగించడం నిజమైన నివాళి అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్దంతి సందర్భంగా అనపర్తి కెనాల్ రోడ్ లోని ఆయన విగ్రహానికి , రామవరం గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక విప్లవ దార్శనికుడు, ఆయన స్ఫూర్తి ఎల్లవేళలా సమాజానికి మార్గదర్శకం అని నేటి యువత ఆయన మార్గాలను అనుసరించాలనిఅన్నరు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు.75 సంవత్సరాల క్రితం భారతదేశానికి దిక్సూచి గా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు, యువతుకు ఏ విధంగా మేలు చేకూరాలని అనే అంశాలను రాజ్యాంగంలో రూపొందించని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచు కొనడమే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తుడు శ్రీను,సిరిసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవానంద్ రెడ్డి జనసేన నాయకులు రవాడ నాగు, ఒంటిమి సూర్య ప్రకాష్, మాల మహానాడు అధ్యక్షులు నల్ల చిన్నారావు, గారా తాతారావు, నూతిక బాబురావు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# యుద్ధ ప్రాంతాల నుంచి 24,408 మంది భారతీయులు, విదేశీయులను సురక్షితంగా తరలించాం



ఢిల్లీ/ ఏలూరు,నిరాయల్ జర్నలిజం , డిసెంబర్ 6 :గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్ధాల వల్ల చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరులను మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు. గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీ లో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్ లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు.యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని, విదేశాలలో ఉన్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అక్కడ చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతుందని మంత్రి తెలిపారు.గత ఐదేళ్లలో అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల్లో అనవసరమైన ప్రయాణాలను నివారించేందుకు భద్రతా మార్గదర్శకాల మేరకు భారతీయులను హెచ్చరించడా నికి, ముఖ్యంగా అస్థిర ప్రాంతాలలో పరిణామాలకు అవసరమైన విధంగా ప్రభుత్వం సలహాలను జారీ చేస్తుందని, విదేశాలలో ఉన్న భారతీయులు ఎప్పటికప్పుడు సంప్రదించడానికి వీలుగా భారతీయ మిషన్లు హెల్ప్ లైన్ నెంబర్లు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీలో ప్రజలకు భారీ ఊరట?.. విద్యుత్ ఛార్జీలపై కీలక అప్డేట్!




అమరావతి : ఏపీలో డిస్కంలు 2025-26 సంవత్సరా నికి వార్షికాదాయ నివేదిక (ఏఆర్ఆర్)ను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి అందజేశాయి. ఈ రిపోర్టులో విద్యుత్ చార్జీల పెంపును అవి ప్రతిపాదించలేదు. 2025-26లో రూ.58,868.52 కోట్లు కావలసి ఉండగా.. రూ.44,185.28 కోట్ల ఆదాయమే వస్తుందని.. రూ.14,683.24 కోట్ల లోటు ఉంటుందని పేర్కొన్నాయి. లోటు ఉన్నా.. వినియోగదారులపై చార్జీల భారం మోపలేదు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బిగ్ రిలీఫ్ దక్కేలా ఉంది. రాష్ట్ర విద్యుత్ వినియోగదారులపై ఛార్జీల మోత లేకుండా.. 2025-26కి డిస్కంలు వార్షికాదాయ నివేదిక (ఏఆర్ఆర్)ను రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ)కి అందజేశాయి. ఈ నివేదికలో విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిపాదించలేదు.. ఈ నిర్ణయంతో ప్రజలకు ఊరట లభించనుంది. నివేదికలో విద్యుత్ కొనుగోళ్లు.. విక్రయాలకు మధ్య వ్యత్యాసం రూ. 14,683.24 కోట్లుగా పేర్కొన్నారు. కొనుగోళ్లు, నిర్వహణకు రూ. 58,868.52 కోట్లు అవసరమని. . విద్యుత్ విక్రయాల ద్వారా రూ. 44,185.28 కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా వేశాయి డిస్కంలు. 2024-25తో పోలిస్తే3.93 శాతం అధికంగా 2025-26లో 75,926.22 ఎంయూల విక్రయాలుంటాయని అంచనా వేశాయి. ఉచిత వ్యవసాయ విద్యుత్‌కు 12,927 మిలియన్ యూనిట్లు అవసరం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో యూనిట్ కొనుగోలు వ్యయం రూ. 4.80 చొప్పున అంచనా వేశారు. ప్రస్తుతం రివైజ్డ్ ఎస్టిమేషన్ ప్రకారం విద్యుత్ కొనుగోలు వ్యయం యూనిట్‌కు రూ. 5.12 చొప్పున ఖర్చవుతోంది. 2025-26కు సంబంధించి ఈ అంచనాలను పరిశీలించిన తర్వాత అవసరమైన మార్పులను కమిటీ సూచిస్తుంది. ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం నిర్దేశించిన విద్యుత్ ఛార్జీలు వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అమలులోకి రానున్నాయి.గత వైఎస్సార్‌సీపీ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అమరావతి సచివాలయంలో గురువారం విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల సీఎండీలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్ కో జేఎండీ కీర్తి చేకూరి తో పాటు డిస్కం ల సీఎండీలు, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్ లకు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి అనే దానిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 'ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలి. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుది బండగా మారాయి. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుంది.. అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలి. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని.. డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి' అన్నారు.'ఏ ఏ ప్రాంతాల్లో, ఏ ఏ కాలాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతుందో.. ఎప్పుడు తగ్గుతుందో పరిశీలించి దానికి తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. అలాగే ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే ఉచిత విద్యుత్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. రాబోయే 6 నెలల కాలానికి విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ.. లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి' అని సూచించారు మంత్రి.

# ఆర్‌బీఐ కీలక నిర్ణయం.. వడ్డీ రేట్లు యథాతథం.. వరుసగా 11వ సారి ఇలా..!



అమరావతి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. కీలక పాలసీ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. వరసుగా 11వ సారి వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తుండడం గమనార్హం. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలోని కీలక నిర్ణయాలు ఓసారి తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మరోసారి వడ్డీ రేట్లను యథాతథంగానే కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి సమీక్షా సమావేశం తీసుకున్న నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం పెరగడం, అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో మరోసారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023, ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు రెపో రేటును మార్పులు చేయకుండా యథాతథంగానే కొనసాగిస్తూ వస్తోంది. వడ్డీ రేట్లలో మార్పు చేయకపోవడం వరుసగా 11వ సారి కావడం గమనార్హం.డిసెంబర్ 4, 2024 నుంచి మూడు రోజుల పాటు ఆర్‌బీఐ మానిటరీ పాలసీ సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించేందుకు 4:2 రేషియోలో మద్దతు లభించినట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈసారి స్థిర విధాన వైఖరిని కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ సైతం 6.25 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటి, బ్యాంక్ రేటు సైతం 6.75 శాతం వద్దే యథాతథంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.'ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రియల్ జీడీపీ గ్రోత్ రేటు 5.4 శాతంగా నమోదైంది. ఇది అంచనాల కన్నా చాలా తక్కువ. ఇందుకు ప్రధాన కారణం పారిశ్రామికాభివృద్ధి తగ్గడమే. తొలి త్రైమాసికంలో ఇండస్ట్రీయల్ గ్రోత్ రేటు 7.4 శాతంగా ప్రకటించిగా అది రెండో త్రైమాసికానికి వచ్చే సరికి 2.1 శాతానికి పడిపోయింది. తయారీ రంగ కంపెనీలు పనితీరు తగ్గిపోవడం ఇందుకు కారణమైంది. అలాగే మైనింగ్ కార్యకలాపాలు తగ్గడం, విద్యుత్తు డిమాండ్ తగ్గడం వంటివి సైతం వృద్ధి రేటు తగ్గడానికి కారణమయ్యాయి. తయారీ రంగంలో వృద్ధి మందగమనం కొన్ని సెక్టార్లలో మాత్రమే ఎక్కువగా ఉంది. అందులో పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము, స్టీల్, సిమెంట్ రంగాలు ఉన్నాయి. అయితే, రెండో త్రైమాసికం తర్వాత పండగల డిమాండ్ ఆదుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో కార్యకలాపాలు పెరగడంతో మూడో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి పెరగనుంది.' అని పేర్కొన్నారు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్.2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధి రేటు అంచనా 6.6 శాతంగా పేర్కొన్నారు గవర్నర్. గత ద్వైమాసిక సమీక్షలో దీన్ని 7.2 శాతంగా అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచారు. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పెరుగుదల అంచనాలతో పెంచాల్సి వచ్చిందన్నారు. అలాగే ఈ సంవత్సరం కరెంట్ ఖాతా లోటు స్థిరంగా ఉంటుందన్నారు. ద్రవ్య లభ్యత మిగులు స్థాయిలోనే ఉందన్నారు. ఇక క్యాష్ రిజర్వ్ రేషియో ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులకు రూ.1.16 లక్షల కోట్ల నగదును అందుబాటులో ఉంచుతా మన్నారు. రూపాయి విలువను బలోపేతం చేసేందుకు ఎన్ఆ ర్ఐ డిపాజిట్లపై వడ్డీ రేటు పరిమితిని పెంచుతున్నట్లు చెప్పారు.

# రాజ్యసభలో సుధామూర్తి మాతృ ప్రేమ.. థ్యాంక్స్ చెప్పిన రామ్మోహన్ నాయుడు, ఆసక్తికర సీన్



అమరావతి : రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం కనిపించి ంది. ఎంపీ సుధా నారాయణమూర్తిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసలు కురిపించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లుపై మాట్లాడారు. ప్రసంగం మధ్యలో దాహం వేయడంతో మంచినీళ్లు కావాలని కోరారు.. ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఇంతలో ఆ పక్కనే ఉన్న ఎంపీ సుధామూర్తి (ఇన్ఫోసిస్) వాటర్ బాటిల్ ఇచ్చారు. సుధామూర్తికి థ్యాంక్స్ చెప్పిన రామ్మోహన్ నాయుడు .. తల్లిలా ఎప్పుడూ కేరింగ్‌గా చూసుకుంటారన్నారు. ఈ వీడియో బాగా వైరల్ అవుతోంది.పార్లమెంట్ సమావేశాల్లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. రాజ్యసభలో సుధా మూర్తి మాతృ ప్రేమకు సభలో ఎంపీలు అందరూ బల్లలపై శబ్దం చేస్తూ హర్షాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర పౌరవిమానయానమంత్రి రామ్మోహన్‌నాయుడు రాజ్యసభలో భారతీయ వాయు యాన్ విధేయక్ బిల్లును ప్రవేశ పెట్టగా.. గురువారం జరిగిన చర్చకు సమాధానమిస్తూ దాహార్తికి గురయ్యారు. వెంటనే మంచినీళ్లు తెప్పించమని సభాధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌ను కోరారు. వెంటనే ఆయన స్పందించి నీరు తెమ్మని అక్కడ సిబ్బందిని ఆదేశిం చారు.రాజ్యసభలో సిబ్బంది మంచినీళ్లు తెచ్చేలోపు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తి సతీమణి, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి స్పందించారు. తన స్థానం నుంచి లేచి వచ్చారు.. తన దగ్గర ఉన్న మంచినీళ్ల బాటిల్‌ను తెచ్చి రామ్మోహన్‌నాయుడికి అందించారు. సుధామూర్తి వాత్సల్యానికి ముగ్ధుడైన ఆయన ఆమెకు రెండుచేతులతో నమస్కరించి థాంక్యూ మేడం అంటూ ధన్యవాదాలు తెలిపారు. ఆమె ఎప్పుడూ తల్లిలా తనపట్ల ఆదరణ చూపుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు రామ్మోహన్‌నాయుడు. బిల్లుపై చర్చ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు ఇచ్చిన సమాధానానికి పలువురు సభ్యులు ఆయనను అభినందిం చారు.రాజ్యసభలో సుధామూర్తి మాతృ ప్రేమకు అందరూ ఫిదా అయ్యారు.. నిజంగా ఆమె సింప్లిసిటీ గ్రేట్ అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయిన సంగతి తెలిసిందే.. దేశంలో కళలు, సాహిత్యం, విజ్ఞానం, సామాజిక సేవలకు విశిష్టమైన కృషి చేసినందుకు రాష్ట్రపతి 12 మంది సభ్యులను రాజ్యసభకు నామినేట్ చేస్తారు.. సుధామూర్తికి కూడా ఆ అవకాశం దక్కింది. అంతేకాదు సుధా మూర్తికి పద్మశ్రీ, పద్మభూషణ్‌లతో కేంద్రం సత్కరించింది. సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ పేదరిక నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, పరిశు భ్రతకు సంబంధించిన కార్యక్రమాలలో సేవలందిస్తున్నారు. ఫౌండేషన్ ద్వారా సుధామూర్తి వరద ప్రభావిత ప్రాంతాల్లో వేలాది ఇళ్లు నిర్మించారు. పెద్ద సంఖ్యలో పాఠశాలల్లో గ్రంథాలయాలను నిర్మించి వందలాది పబ్లిక్ టాయిలెట్లను నిర్మించారు. వేల కోట్లు సంపాదించినా సాదాసీదా జీవితాన్నే గడుపుతున్నారు. మరోవైపు రామ్మోహన్‌నాయుడు భారతీయ వాయు యాన్ విధేయక్ బిల్లుపై ట్వీట్ చేశారు. 'భారతీయ వాయుయన్ విధేయక్ - 2024 బిల్లుకు రాజ్యసభలో ఆమోదం పొందడం ఎంతో గర్వకారణంగా ఉంది. ఎయిర్ క్రాఫ్ట్ యాక్ట్ - 1934 స్థానంలో ప్రవేశ పెట్టిన మైలురాయి వంటి ఈ చట్టం.. మన విమానయాన రంగాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుంది. భారత విమాన రంగ ఆధునికీకరణ, పురోగతికి మార్గం సుగమం చేస్తుంది. మరో కీలక దిశగా మనల్ని నడిపించే ఈ చట్టం.. పటిష్టమైన విధి విధానాలతో సులభతర వాణిజ్యాన్ని, దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సాహిస్తుంది. ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు, రాజ్యసభ చైర్మన్ శ్రీ జగదీప్ ధన్ కర్ గారు, లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓంబిర్లా గారు, ఉభయ సభల సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు' అంటూ ట్వీట్ చేశారు.

# తిరుమలలో కడియం కొనుగోలు చేసిన హైదరాబాద్ భక్తుడు.. రూమ్‌కు వెళ్లి చూసి షాక్, ఏమైందంటే!

అమరావతి :తిరుమలలో తరచూ ఏదో అంశం వివాదాస్పదం అవుతోంది. అన్యమతాలకు సంబంధించి వీడియో, అన్యమతానికి సంబంధించిన వ్యాఖ్యానాలతో మరో కారు వ్యవహారం కలకలం రేపింది. తాజాగా మరోసారి అన్యమతం గుర్తు అంశం వివాదం అయ్యింది.. కొండిపై అన్యమతం గుర్తు, పేరు ఉన్న స్టీల్ కడియం అమ్మకంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ భక్తుడు ఈ విషయాన్నిగమనించి టీటీడీకి ఫిర్యాదు చేయడంతో బయటపడింది.తిరుమలలోని సీఆర్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎస్ఎన్‌సీ షెడ్డులో ఉన్న 3వ నంబర్ షాపులో కొనుగోలు చేసిన స్టీల్ కడియంపై అన్యమతానికి చెందిన గుర్తు ఉంది. హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తర్వాత మూడో నంబర్ షాపునకు వెళ్లారు. అక్కడ షాపులో స్టీల్ కడియాన్ని కొనుగోలు చేశారు. అక్కడి నుంచి వసతి గదికి వెళ్లిన తర్వాత స్టీల్ కడియంను గమనించి అవాక్కయ్యాడు. ఆ కడియంపై అన్యమతానికి సంబంధించిన గుర్తును గమనించాడు.తాను కొనుగోలు చేసిన స్టీల్ కడియంపై అన్యమతం గుర్తు, పేరు ఉండటంతో అవాక్కైన శ్రీధర్. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఆదేశాలతో విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది భక్తుడిని వెంట తీసుకెళ్లి మూడో నంబర్ షాపులో తనిఖీలు నిర్వహించారు. అక్కడ షాపును క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్టేట్ ఆఫీసర్ తాత్కాలికంగా మూసివేసి విచారణ చేపట్టారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం రాత్రి అమ్మవారు మహారాణీ అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుంచి అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం. వాహనసేవల్లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీపద్మావతి అమ్మవారికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎనిమిదో రోజైన గురువారం రాత్రి శ్రీపద్మావతి అమ్మవారు మహారాణీ అవతారంలో అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈవో చేతులు మీదుగా టీటీడీ ఛైర్మన్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

# శబరిమల భక్తులకు శుభవార్త.. తెలుగు రాష్ట్రాల నుంచి మరో 28 స్పెషల్ ట్రైన్లు



అమరావతి :శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రస్తుతం మండల-మకరవిళక్కు పూజలు జరుగుతున్న వేళ.. ఇప్పటికే శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే.. తాజాగా మరిన్ని సర్వీసులను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి మరో 28 రైళ్లను శబరిమలకు నడపనున్నట్లు స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వివిధ స్టేషన్లలో ప్రారంభమై.. శబరిమలకు చేరుకోనున్న రైళ్ల వివరాలను తాజాగా వెల్లడించింది.కేరళలోని శబరిమలలో అయ్యప్పస్వామి వార్షిక దర్శనాలు జరుగుతున్నాయి. ఇక మండల-మకరవిళక్కు పూజల్లో భాగంగా అయ్యప్పను దర్శించుకోవడానికి వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి అయ్యప్ప మాల వేసుకున్నవారితోపాటు సాధారణ భక్తులు.. అధిక సంఖ్యలో శబరిమలకు వెళ్తుండటంతో ఇప్పటికే పలు స్పెషల్ ట్రైన్లను దక్షిణ మధ్య రైల్వే నడుపుతోంది. ఈ క్రమంలోనే తాజాగా మరికొన్ని రోజుల్లో 28 స్పెషల్ రైళ్లను నడపనున్నట్లు తాజాగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ 28 రైళ్లు తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లనున్నట్లు చెప్పారు.ఈ స్పెషల్ ట్రైన్లకు సంబంధించిన టికెట్ల అడ్వాన్స్ బుకింగ్ శుక్రవారం ప్రారంభం కానున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రైళ్లను తెలంగాణలోని మౌలాలి, కాచిగూడ నుంచి నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని మౌలాలి నుంచి కొల్లం వరకు.. కాచిగూడ నుంచి కొట్టాయం వరకు ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ టౌన్ నుంచి కొల్లం.. నర్సాపుర్ నుంచి కొల్లం స్టేషన్లకు ఈ రైళ్లు ప్రయాణించనున్నాయి.ఇక ఈ 28 స్పెషల్ రైళ్లు.. డిసెంబర్ 11వ తేదీ నుంచి జనవరి 29వ తేదీ వరకు వివిధ తేదీల్లో సర్వీసులు నడవనున్నాయి. ఈ రైళ్లకు అడ్వాన్స్ బుకింగ్స్ ఈనెల 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు అధికారులు వెల్లడిం చారు. రైళ్ల నంబర్లు, సర్వీసులందించే తేదీలు, టైమింగ్స్ సహా తదితర వివరాలను అధికారులు వెల్లడించారు.

**శబరిమలకు ప్రత్యేక రైళ్లు, షెడ్యూల్, టైమింగ్స్:**

ట్రైన్ నంబర్ 07193 - మౌలాలి నుంచి కొల్లం డిసెంబర్ 11, 18, 25

ట్రైన్ నంబర్ 07194 - కొల్లం నుంచి మౌలాలి డిసెంబర్ 13, 20, 27

ట్రైన్ నంబర్ 07149 - మౌలాలి నుంచి కొల్లం డిసెంబర్ 14, 21, 28

ట్రైన్ నంబర్ 07150 - కొల్లం నుంచి మౌలాలి డిసెంబర్ 16, 23, 30

ట్రైన్ నంబర్ 07151 - కాచిగూడ నుంచి కొట్టాయం జనవరి 2, 9, 16, 23

ట్రైన్ నంబర్ 07152 - కొట్టాయం నుంచి కాచిగూడ జనవరి 3, 10, 17, 24

ట్రైన్ నంబర్ 07155 - కాకినాడ టౌన్ నుంచి కొల్లం జనవరి 6, 13

ట్రైన్ నంబర్ 07156 - కొల్లం నుంచి కాకినాడ టౌన్ జనవరి 8, 15

ట్రైన్ నంబర్ 07157 - నర్సాపూర్ నుంచి కొల్లం జనవరి 20, 27

ట్రైన్ నంబర్ 07158 - కొల్లం నుంచి నర్సాపూర్ జనవరి 22, 29

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Financial literacy: The key to unlocking India's economic power

By teaching money management skills early, India can cultivate a generation of financially savvy individuals capable of driving economic growth As we are about to wrap up 2024, it cannot be underestimated how important financial literacy is with changing trends of the economy, where education is pivotal in determining India's arrival as an economic superpower. Even now, with the growing financial awareness, only 27 per cent of Indian adults are financially literate; that number drops to a mere 16.7 per cent for students. Recognising the urgency for the skills of financial management, the National Education Policy (NEP) 2020 revolves around putting in place financial literacy from the early days of schooling in the country's educational system. Teaching children money management skills early in life helps develop financially responsible adults who can make sound decisions benefiting both themselves and the economy. In earlier times, financial education was largely informal. The previous generation was focused on accumulating tangible assets like gold and property. However, India's banking and financial system has undergone a vast transformation since the 1990s. With SEBI paving the way for new regulated asset classes for the common public - mutual funds, stocks, bonds, REITS and multiple other financial products are available for the common public to invest and grow their capital. The establishment of the Securities Exchange Board of India (SEBI), has instilled confidence in financial markets and led to greater participation in investments. As India progresses towards a digital financial ecosystem, the demand for financial literacy has never been so crucial in navigating opportunities.Why Financial Literacy Needs to Start Early: Financial literacy goes beyond just education; it is a life skill and mindset that needs to be cultivated from an early age. All the education policies stress encourage students to be mindful and well-read towards financial issues so that they can cope with anything ranging from budgeting to retirement savings. Students with such financial sensibilities provided that they have been exposed practically to these concepts, would be able to cope with investment volatility, financial contingencies and planning for a strong future. Building such a ground is vital for citizens to contribute towards building a balanced economy.Taking Inspiration across the globe: Switzerland, Japan, and South Korea have leveraged their core strengths—banking, technology, and manufacturing, respectively—to drive economic growth and establish distinct global identities. These unique specialisations have not only accelerated their economic development but also secured their positions as global leaders in their respective domains.Following their example, India could prioritise financial literacy as a national initiative to enhance its citizens' saving and investing behaviours while increasing economic participation. This focus could yield significant social benefits: reducing poverty, narrowing income inequality, and improving the quality of life for millions.India's abundant advantages—from its tech-savvy youth to its robust educational infrastructure—position it favourably for global leadership in financial prosperity. However, these strengths alone are insufficient. A multi-pronged approach can help to establish a financially literate India. The key steps to follow:Integrating Personal Finance into Curriculums: Personal finance should be included as part of the school and college syllabus so that a strong foundation towards money management & finance for a lifetime.Nationwide Awareness Programs: Public campaigns on financial literacy will reach areas lacking financially literate communities, effectively democratizing access to that knowledge as well as encouraging wider economic participation.Leveraging Technology and Partnerships: Public-private partnerships can make financial education accessible and attractive. By using technology, it is possible to cast interactive sessions and impart practical, real-life skills to a broader audience, regardless of their location. A Call to Action for all of us: It is now time to recognise financial literacy as an indispensable part of our journey towards education and the economic boom of India. Financial literacy, more than a skill, should be regarded as a strategic enabler to achieve personal growth. Through the infusion of financial education across all levels, which range from classrooms to boardrooms, we can unleash a

# G20 Rio summit: A new voice for the Global South

The summit addressed pressing global challenges such as economic disparities, environmental degradation, food security and poverty alleviationThe nineteenth Summit of the G 20 held recently in Rio de Janeiro, Brazil holds a lot of significance in raising the voice of the Global South. In addition to the 19 member states, this summit also had two more members which included the African and the European Unions. Amid uncertainty on account of West Asian crises and the ongoing Russian-Ukraine conflict the summit focused on two pertinent issues: the increasing economic disparities and the degradation of the environment besides, the question of food security and poverty alleviation have also become paramount topics of the agenda for a stable and peaceful world order.In the wake of the economic crisis of 1997, the G-20 Group was formed in 1999 with the basic purpose of uplifting the economies from economic doom and since then economic aggrandizement has been the central point of discussions in all the G-20 summits. The Group of 20 includes an amalgamation of the most powerful as well as the developing countries of the global order like: the United States, France, China, India, Japan, Germany, Russia, the UK, Brazil, Canada, Italy, Indonesia, Japan, Mexico, Saudi Arabia, South Africa, South Korea, Turkey, Argentina, Australia.Adding Spain as a permanent guest of the G20 and the recent inclusion of the African Union and the European Union has extended its scope and area of influence.The latest meeting of G 20 is important from the point of view that now countries of the south started giving a major push to their innate aims and the latest in the series is the idea of green industrial planning and strategies.The increasing demand for bringing about a few reforms in the major international monetary and governing institutions such as the World Bank, IMF the WTO and the Security Council of the UNO indicates the changing dimensions of the Group as now there seems to be a shift towards a more transparent and inclusive world system beside the Cultural Contiguity and exchanges about energy resources are some new take away of the G 20 meetings. On the other hand, the member countries have increasingly realised the need for sustainable development along with increasing concern for deadly spikes of increasing temperature across the globe. The fullest utilisation of modern technology in the economy such as the digital economy remains another important topic that can play a magnificent role in upgrading the old pattern to save valuable time. The rich experience of India in promoting brotherhood and uplifting standards particularly from developing countries to undoubtedly a developed nation is a lot to learn from.India's remarkable progress in the IT industry has opened new doors for Indian companies, which are now aggressively expanding into overseas markets.The country's compliance and regulatory authorities have ensured that foreign investments are secure and economic transactions are monitored thoroughly.




Despite the challenges posed by a tough global economic climate, India's G20 Presidency during 2023 had already provided it with an opportunity to position itself as a key player in global manufacturing and a reliable partner in various sectors. The cooperation among G20 nations has also fostered the development of new strategies to meet the needs of vulnerable countries, fostering a more inclusive global society.This cooperation could promote a positive shift in international relations, promoting greater harmony and collaboration. India's impressive progress is largely attributed to its incredibly foresighted leadership, immense talent and superb foresight. The setting up of the International Solar Alliance, the Green Hydrogen Innovation Centre, One Sun One World One Grid. and the Global Biofuel Alliance along with the waste-to-energy efforts of India speaks volumes of its being the front leader among G 20 Countries. Prime Minister Modi has very well highlighted the remarkable efforts and achievements of India in his speech.He is undoubtedly the most respected and popular leader of World Politics who has made India the leading voice of the Global South. Gradually the scope of G 20 partnership has expanded to include critical areas such as disaster management, digital infrastructure, and climate change, making it a multifaceted initiative with both security and development dimensions as these are also some issues that are raising concerns about the international community. However, the G-20 countries are also navigating through social and political pressures and their success will depend on how these countries maintain growth momentum amid numerous challenges. By addressing these challenges on account of socio, cultural economic and political pangs, the G 20 can further solidify its position as a global economic powerhouse, capable of driving growth not only among member countries but also able to create an inclusive world order.By fostering diplomatic engagement and conflict resolution mechanisms, the G 20 group members may also promote stability while ensuring economic prosperity for all member nations. The group's shared strategic vision is vital in shaping a multilayered, multilateral strategy for dealing with not only economic but also security challenges in an increasingly interconnected world.The G 20 can also become a platform for fostering development in fields such as education, science, biotechnology, and strategic planning, further strengthening the bonds between its members and slowing the entire world community and India is playing front runner's role with the ablest leadership at the helm.

# BJP had planned to go ahead with govt swearing-in without Shinde if he remained stubborn: Raut

Shiv Sena (UBT) leader Sanjay Raut on Friday claimed that Eknath Shinde had to take oath as Maharashtra Deputy Chief Minister because the BJP's top brass planned to go ahead with the new government's swearing-in if he continued being "stubborn". Talking to reporters in New Delhi, Raut said the state government did not have a full cabinet so far despite the Mahayuti getting a thumping majority indicates that not everything is well within the alliance. He said it took as many as 15 days for the BJP to form the government in Maharashtra despite having a massive mandate."Eknath Shinde had to take oath as deputy chief minister. BJP had planned



to go ahead with the swearing-in ceremony without Eknath Shinde. Had he maintained the stubborn attitude to pressure the BJP, its brass had informed (the state leadership) to go ahead without him," Raut claimed. BJP leader Devendra Fadnavis was sworn in as chief minister of the state for the third time in a grand ceremony held at Azad Maidan in Mumbai on Thursday evening. Former chief minister Ekanth Shinde and Ajit Pawar took oath as deputy chief ministers. The event was attended by Prime Minister Narendra Modi, Union ministers and chief ministers of NDA-ruled states. Shinde was earlier unwilling to serve as the deputy CM, but joined after insistence from the BJP and his party MLAs. He had maintained silence whether he would be part of the new government or not. It was only a few hours before the swearing-in ceremony that a Shiv Sena MLA confirmed that Shinde would take oath as the deputy CM. Raut accused the BJP of indulging in "politics of vengeance" in the state by using central agencies.In a veiled attack on Shinde, the Sena (UBT) MP also said that some faces were not happy during the swearing-in ceremony. "The same faces were glum when Uddhav Thackeray took oath as chief minister in 2019," he said.

# Recovery of currency in RS: Singhvi demands probe




Congress leader Abhishek Singhvi on Friday termed as "bizarre" the "recovery" of cash from his seat in the Rajya Sabha and demanded a probe into the matter.Soon after Rajya Sabha Chairman Jagdeep Dhankhar announced that a wad of currency notes was recovered from Singhvi's seat on Thursday, the Congress MP said he only carries one Rs 500 currency note when inside Parliament."Heard of it first time now. Never heard of it till now! I carry one 500 Rs note when I go to Rajya Sabha. First time heard of it. I reached inside house at 12:57 pm and house rose at 1 pm then I sat in canteen till 1:30 pm then I left Parliament," Singh said in a post on X soon after the charges cropped up."My total stay in the house yesterday was for three minutes and in the Parliament for 30 minutes. I find it bizarre that even on such issues politics is raised. Of course there should be an enquiry as to how people can come and put anything anywhere on any seat," Singhvi later told reporters.He said he was quite astonished to even hear about it about five minutes ago." I never heard of it. I reached inside of the House yesterday at 12. 57 PM. The House rose at 1 PM. From 1 to 1.30 I sat with Ayodhya Prasad in the canteen and had lunch. At 1.30 I left Parliament. My total stay in the house yesterday was for three minutes and in the Parliament for 30 minutes."I find it bizarre that even on such issues politics is raised. Of course there should be an inquiry as to how people can come and put anything anywhere on any seat. It means that each one must have a seat where the seat itself can be locked and the key can be carried home by the member of Parliament. Because everybody can then do things on the seat and then make allegations about it," the Congress MP said."If it was not tragic and serious it would be comic . Everyone should cooperate to get to the bottom of this. And, if there is a failing on the part of security agencies, that must also be completely exposed," Singhvi said.Soon after the laying of papers, Dhankhar said a wad of currency notes was recovered by security staff from the seat allotted to Singhvi.

# RBI keeps policy rate unchanged, cuts GDP forecast to 6.6 pc

The Reserve Bank of India on Friday decided to keep the policy rate unchanged for the 11th time in a row but sharply lowered the GDP growth forecast to 6.6 per cent for the current fiscal, as against earlier projection of 7.2 per cent.The Reserve Bank of India (RBI) maintained the status quo on interest rate despite July-September quarter GDP growth falling to 7-quarter low of 5.4 per cent, as against its own projection of 7 per cent.The rate increase cycle was paused in April last year after six consecutive rate hikes, aggregating to 250 basis points since May 2022.Announcing the fifth bi-monthly monetary policy for the current financial year, RBI Governor Shaktikanta Das said the Monetary Policy Committee (MPC) has decided to keep the repo rate unchanged at 6.5 per cent while keeping policy stance unchanged at neutral.He said MPC will remain watchful of incoming macroeconomic data for future action.

# Uproar in RS after currency notes found in seat allotted to Cong's Singhvi



Rajya Sabha Chair man Jagdeep Dhankhar on Friday said security staff had recovered a wad of Rs 500 notes from the seat allotted to Congress MP Abhishek Manu Singhvi, leading to an uproar in the House with ruling and opposition benches trading allegations and angry words.While Leader of Opposition Mallikarjun Kharge said the chairman should not have named the member without an investigation being completed, Leader of the House J P Nadda accused the opposition of showing eagerness on "some issues" while wanting to cover up other issues.The currency was recovered from seat 222, which is allotted to Singhvi, during an anti-sabotage check on Thursday, Dhankhar said."After adjournment of the House yesterday, a wad of currency notes was apparently recovered by security officials from seat no 222 presently allotted to Abhishek Manu Singhvi, elected from the state of Telang ana."An investigation has been ordered in accordance with practice, he said, adding that it was not clear if the currency notes were real or fake.The chairman said the wad has Rs 500 notes and there appear to be 100 notes."It was my duty and I'm obli ged to inform the House. This is a routine anti-sabotage check which takes place," he said .Dha nkhar added that he was expecting someone would claim the currency notes, but no one has so far."Does it reflect the state of the economy that people can afford to forget it," he said.As ruckus broke out, Parliamentary Affairs Minister Kiren Rijiju asked, "Why should there be an objection to the name being taken? Chairman has pointed out the seat number and the member who occupies that. What is the problem with that?"He said carrying bundles of notes in the House is not appropriate and agreed that there should be serious investigation into the matter.Dhankhar added that the anti-sabotage check was done in view of the security challenges."I have been careful that anti-sabotage che cks must be very severe because in these highly technological situations where chemicals are used, the first and foremost is security... From that perspective it was done," he said.According to Nadda, the matter was serious and the opposition and treasury benches should not be divided as it is an attack on the dignity of the House.Taking a jibe at opposition members, he said, "On some issues you show eagerness, while you want to cover-up othe r issues."Kharge objected and retorted, "Why is Mr Nadda saying we are trying to sup press the matter... You do that, we don't do that."Union Minister Piyush Goyal also said it is a serious issue. "... We don't know what else may be found on that side," he said.Without taking any names, Goyal accused the opposition of stalling Parliame nt over 'fake narratives"."We have been seeing session after session, on fake narratives, fake views... The Leader of Oppo sition and the leaders of the immoral allia nce have stalled the House," Goyal said. "They base their narrative on foreign repo rts, and stall the House. Is there a conspiracy in this as well? People will have to worry about the kind of give and take that happens to forward the fake narrative," he said.Dhankhar then observed that while the Leader of Opposition has objected to a matter under investigation being debated, Goyal has suggested it should be made a general rule.Nadda then suggested that the House should pass a resolution saying the proceedings of the House should never be disrupted.

# Criminal Case Filed Against 12 Members of Pushpa-2 Team Including Allu Arjun



The much-anticipated sequel Pushpa-2 has stirred excitement among fans of Allu Arjun, commonly known as Bunny. However, the celebrations took a serious turn when the Chikkadapally police in Hyderabad revea led that criminal cases were filed against 12 members of the Pushpa-2 team, including the star himself.The incident occurred during a benefit show of Pushpa-2 held at Sandhya Cinema Hall at RTC Cross Roads. The show which was attended by several team members and assistant cameramen, drew a massive crowd eager to catch a glimpse of Bunny. Tragically, the event turned chaotic, resulting in the death of a woman, while her son remains in critical condition. According to the Chikkada pally Circle Inspector, the issue arose because the Pushpa-2 team failed to inform the police about their attendance. This lack of prior notice led to a lack of security measures, causing fans to riot. The CI stated that had the team informed the police in advance appropriate measures such as additional security deployment could have been taken to prevent the tragic incident.The police emphasized that the team acted irresponsibly, and higher authorities directed them to file cases against those involved. While the government is investigating the woman's death, the actions of both the Pushpa-2 team and the police present at the scene are under scrutiny.


# Global Wealth Soars: Billionaire Fortunes Hit $14 Trillion!

In spite of the stormy winds of pandemics, wars, and geopolitical changes, the world's very rich people appear to prosper like flexible oaks in a whirlwind. Over the past decade, their collective riches has skyrocketed by a stunning 121%, coming to a jaw-dropping $14 trillion. In a later report by Switzerland's biggest bank, UBS, Indian very rich people developed as key donors, with their riches outperforming ?76 lakh crore this year. The number of extremely rich people in India has moreover swelled from 153 in 2023 to 185 in 2024, underscoring the nation's developing financial influence.Universally, the number of very rich people has surged significantly, climbing from 1,757 in 2015 to 2,682 nowadays, with 2021 having an all-time high of 2,686. Innovation, the precursor of advanced riches, has been a prevailing constrain, with tech billionaires' fortunes rising from $788.9 billion in 2015 to $2.4 trillion in 2024. Mechanical magnates take after closely, invigorating their realms in the midst of this riches boom. The report also highlights the Joined together States as a major player, with American billionaires' riches developing by 27.6% this year to an amazing $5.8 trillion.China, once a rising star within the extremely rich person rankings, has seen an inversion of fortunes. Whereas Chinese billionaires' riches crested at $2.1 trillion in 2020, it has since fallen to $1.8 trillion in 2024.



The number of extremely rich people in China and Hong Kong too declined, dropping from 588 to 501 this year. Then again, India proceeds to surge ahead, reflecting a strong entrepreneurial soul. Unused extremely rich people, basically commerce trail-blazers, accounted for 60% of the 268 new participants to the worldwide extremely rich person list in 2024.As we peer into long haul, the direction of worldwide riches shows up balanced for indeed more prominent statures. India, with its burgeoning startup environment and mechanical development, is likely to see its extremely rich person number and riches increase encourage. The persevering strength and flexibility of these financial powerhouses propose that whereas challenges may come and go, the billionaire tree will proceed to develop, spreading its roots more profound and branches more extensive within the a long time to come.







# ఐపీఎల్‌లో ఫ్లాప్.. దేశం తరపున హిట్.. సెంచరీలతో ప్రత్యర్థులను డీల్ చేస్తోన్న ఇంగ్లండ్‌బ్బాయ్..



ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ హ్యారీ బ్రూక్ న్యూజిలాండ్‌పై బలమైన ఇన్నింగ్స్ ఆడుతూ అద్భుత సెంచరీని సాధించాడు. తన టెస్టు కెరీర్‌లో 8వ సెంచరీని నమోదు చేశాడు. హ్యారీ బ్రూక్ తన 8వ టెస్ట్ సెంచరీని 100 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో పరుగులు రాబట్టాడు. 5 సిక్సర్లు, 9 ఫోర్లతో 91 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. న్యూజిలాండ్‌పై హ్యారీ బ్రూక్‌కి ఇది మూడో టెస్టు సెంచరీ.

**హ్యారీ బ్రూక్ సెంచరీ, మ్యాచ్‌లో ఇంగ్లండ్ పునరాగమనం..!**

వెల్లింగ్టన్ టెస్టులో హ్యారీ బ్రూక్ చేసిన సెంచరీ కూడా ఇంగ్లండ్ కష్టాల నుంచి గట్టెక్కింది. జట్టు టాప్ ఆర్డర్‌లోని 4 వికెట్లు 50 పరుగుల వ్యవధిలో పడినప్పుడు బ్రూక్ వెల్లింగ్టన్ పిచ్‌పైకి వచ్చాడు. బ్రూక్ వెల్లింగ్టన్‌లో తన సెంచరీని సాధించాడు. న్యూజిలాండ్‌పై తన అద్భుతమైన రికార్డును కొనసాగించాడు. ఈ సెంచరీని సాధించడానికి ముందు, బ్రూక్ న్యూజిలాండ్‌పై 4 టెస్టుల్లో 119.80 సగటుతో 499 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉన్నాయి.

**5వ వికెట్‌కు 174 పరుగుల భాగస్వామ్యం..**

హ్యారీ బ్రూక్ న్యూజిలాండ్‌తో జరిగిన వెల్లింగ్టన్ టెస్టులో సెంచరీ చేయడమే కాకుండా 5వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని కూడా నమోదు చేశాడు. ఒల్లీ పోప్‌తో కలిసి 159 బంతుల్లో 174 పరుగులు జోడించి 43 పరుగులిచ్చి 4 వికెట్లకు 217 పరుగులతో జట్టు స్కోరును తీసుకెళ్లి ఇంగ్లండ్ పతనమైన ఇన్నింగ్స్‌ను మాత్రమే కాకుండా స్కోరు బోర్డును కూడా చక్కదిద్దాడు. వేగాన్ని పెంచడం ద్వారా న్యూజిలాండ్‌పై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేశాడు.

**న్యూజిలాండ్‌పై 600 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్రూక్..**

న్యూజిలాండ్‌పై హ్యారీ బ్రూక్ చేసిన మూడు సెంచరీలు కివీస్ గడ్డపై కావడం గమనార్హం. న్యూజిలాండ్‌తో తన 5వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సమయంలో హ్యారీ బ్రూక్ పరుగుల సంఖ్య 600 దాటింది. న్యూజిలాండ్‌తో జరిగినచివరి6 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో బ్రూక్ 5 ఫిఫ్టీ ప్లస్ స్కోర్ చేశాడు.దీంతోకివీ జట్టు అంటే అతడికి ఎంత ఇష్టమో అర్థమవు తుంది.

# హైబ్రీడ్ మోడ్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ.. 2027 వరకు పాక్ కండీషన్లకు ఓకే చెప్పిన ఐసీసీ.. అవేంటంటే?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించి భారత్ వర్సెస్ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. అయితే, ఇప్పుడు దాని పరిష్కారం ఎట్టకేలకు దొరికింది. వాస్తవానికి, ఈ టోర్నమెంట్‌ను పాకిస్తాన్ నిర్వహించాల్సి ఉంది. అయితే, బీసీసీఐ తన జట్టును పాకిస్తాన్‌కు పంపడానికి నిరాకరించింది. అప్పటి నుంచి ఐసీసీ రెండు బోర్డుల మధ్య చర్చలు జరుపుతోంది. చివరగా, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఎప్పుడు, ఎక్కడ ఆడాలనేది ఇప్పుడు నిర్ణయించారు.పీటీఐ నివేదిక ప్రకారం, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించడానికి ఐసీసీలో ఏకాభిప్రాయం కుదిరింది. దీని కారణంగా భారతదేశం తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ఐసిసి అగ్రశ్రేణి మూలం ప్రకారం, కొత్త ఐసిసి ఛైర్మన్ జైషా, పాకిస్తాన్‌తో సహా డైరెక్టర్ల బోర్డు మధ్య దుబాయ్‌లో జరిగిన అనధికారిక సమావేశంలో ఈ నిర్ణయం ఖరారు కానుంది. “2025 ఛాంపియన్స్ ట్రోఫీని యుఎఇ, పాకిస్తాన్‌లలో నిర్వహించాలని అన్ని పార్టీలు అంగీకరించాయి. అయితే భారతదేశం తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది” అని ఐసిసి మూలం పిటిఐకి తెలిపింది. దీంతో ఇన్నాళ్ల సంశయానికి ఓ ముగింపు దొరికిందని తెలుస్తోంది.అయితే, హైబ్రిడ్ మోడల్‌కు బదులుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కొన్ని షరతులను ఐసీసీ ముందు ఉంచింది. ఐసీసీ ఈ షరతుల్లో ఒకదాన్ని ఆమోదించింది. వాస్తవానికి, 2027 వరకు ఐసీసీ టోర్నమెంట్‌లలో హైబ్రిడ్ మోడల్ ఉపయోగించనున్నారు. ఈ కాలంలో భారత్ సంయుక్తంగా వచ్చే ఏడాది అక్టోబర్‌లో మహిళల వన్డే ప్రపంచ కప్, 2026 పురుషుల టీ20 ప్రపంచ కప్‌ను శ్రీలంకతో సంయుక్తంగా నిర్వహించనుంది. హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయకపోయినా, 2026లో పాకిస్తాన్ జట్టు భారత్‌కు వెళ్లాల్సి వచ్చేది కాదు. 2031 వరకు పాకిస్థాన్ కొన్ని షరతులు పెట్టింది. అయితే, అంటే 2027 వరకు పాకిస్తాన్ అన్ని పోటీలు హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని కోరింది.2026 పురుషుల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ తన మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడుతుందని ఐసీసీ వర్గాలు తెలిపాయి. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ కారణంగా పీసీబీ డిమాండ్ చేసిన పరిహారం ఇంకా పరిశీలనలో ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఇప్పుడు ఐసిసి షెడ్యూల్‌ను వీలైనంత త్వరగా ఖరారు చేయాలనుకుంటుంది.ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ త్వరలో ప్రకటించవచ్చు అని తెలుస్తోంది.

# రెడ్ హాట్‌లో హీటెక్కించిన హాట్ బ్యూటీ!



బాలీవుడ్ హాట్ బ్యూటీ సంజీదా షేక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చాలా కాలంగా కొనసాగుతుంది. సినిమాలతో పాటు, వెబ్ సిరీస్ లు, ఐటం పాటలు, మ్యూజిక్ వీడియోస్ ఇలా వచ్చిన ఏ అవకాశాన్ని విడిచి పెట్ట కుండా కెరీర్ ని కొనసాగిస్తుంది. ఇటీవల రిలీజ్ అయిన ది డైమండ్ బజార్ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల్ని అలరించింది. వహీదా పాత్రలో బాగా కనెక్ట్ అయింది. ఆ పాత్ర అమ్మడి కెరీర్ కి ఓ ఐకానిక్ రోల్ అని చెప్పొచ్చు.ఈ సిరీస్ తో దేశమంతా బాగా ఫేమస్ అయింది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్ గా ఉంటుం ది. ఎప్పటి కప్పుడు హాట్ ఫోటోలతో కుర్రకారును అలరిస్తుంది. బాలీవుడ్ లో మిగతా భామలు కంటే భిన్నమైన తీరు ఆకట్టుకుంటుంది. తాజాగా సంజీదా మరో హీటెక్కించే ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలో రెడ్ అండ్ మల్టీకర్ డిజైన్ ఔట్ ఫిట్ లో సెగలు పుట్టిస్తుంది. ఎరుపు రంగు బ్లౌజ్ పై మల్టీ కలర్ వేర్ ధరించింది.అమ్మడి పాల నురుగుల సౌందర్యంలో మరింత షైనింగ్ అవుతుంది. అమ్మడి కలర్ కి పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ సెట్ అయింది. దీంతో సంజీదా వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. బెడ్ పై పడుకుని ల్యాండ్ లైన్ లో మాట్లాడుతున్నట్లు ఓ భంగమలో ఫోజు ఇచ్చింది. మరోపిక్ లో కాఫీ కప్ తో అలరించింది. ఇంకా కుర్రకారును కిర్రెక్కించే భంగిమలెన్నో. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నెటి జనులు ఎవరి స్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే ప్రస్తుతానికి చేతిలో కొత్త అవకాశాలేవి లేవు. డైమండ్ బజార్ తర్వాత కొత్త వెబ్ సిరీస్ లేవీ కమిట్ అవ్వలేదు. ఐదేళ్లంగా ఐటం పాటల్లోనూ అవకాశాలు రాలేదు. చివరిగా చాహా హై తుజుకో అనే మ్యూజిక్ వీడియో చేసింది. అది విడుదలై రెండేళ్లు గడుస్తుంది.

# అల్లుడు మామలా కాదు మహాస్పీడ్!

మ్యూజిక్ లెజెండ్ ఏ. ఆర్ . రెహమాన్ ట్యూన్లు తొందరగా ఇవ్వరని, ఎక్కువ సమయం తీసుకుంటారాని, తీసుకున్నా.. చెప్పిన టైమ్ కి ఇవ్వరు? అనే ఓ విమర్శ చాలా కాలంగా ఉన్నది. ఇదే విషయాన్ని రాంగోపాల్ వర్మ పబ్లిక్ గా ఓ ఇంటర్వ్యూలో రెహమాన్ తో తన అనుభవాన్ని పంచుకున్నాడు. తన సినిమాకి ఇవ్వాల్సిన ట్యూన్లు డిలే చేసేసరికి చంపేయాలి! అన్నంత కోపం వచ్చిందన్నారు. అలా వర్మ-రెహమాన్ తో ఉన్న తన బాండింగ్ ను గుర్తు చేస్తున్నారు.ఆ దెబ్బకి మళ్లీ ఆయనతో వర్మ సినిమాలు చేసింది లేదు. తానేం సినిమా చేసినా బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్లను ఎంపిక చేసుకోవడం మొదలు పెట్టారు. రెహమాన్ మేనల్లుడిగా జీవి ప్రకాష్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలుత సంగీత దర్శకుడిగా అటుపై నటుడిగానూ మేకప్ వేసుకున్నాడు. ప్రస్తుతం రెండు రంగాల్లోనూ నటిస్తున్నాడు. ఇలా రెండు రకాలుగా పనిచేయడం అంటే చిన్న విషయం కాదు ఎంతో కసి పట్టుదల ఉంటే తప్ప సాధ్యం కాదు.అంతేనా ప్రస్తుతం మ్యూజిక్ డైరెక్టర్ గా అతడి లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. చేతిలో అన్ని సినిమాలు ఉన్నాయి మరి. ఇటీవలే రిలీజ్ అయిన అమరన్ మంచి విజయం సాధించడంలో జీవి మ్యూజిక్ కూడా కీలక పాత్ర పోషించింది. తాజాగా విశ్వనటుడు కమల్ హాసన్ సినిమాకి కూడా సంగీతం అందించే అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. అంబరీవ్ చిత్రానికి జీవిని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తుంది. తమిళ్ లోనే కాదు తెలుగులో ఫుల్ బిజీగా ఉన్నాడు.ఇటీవల రిలీజ్ అయిన లక్కీ భాస్కర్‌కి అతడే సంగీతం అందించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఇక అతడి లైనప్ చూస్తే రాబిన్ హుడ్,ఇడ్లీ కడాయ్,విక్రమ్ వీర ధూర శూరన్,గుడ్ బ్యాడ్ అగ్లీకి బీజీఎం అందిస్తున్నాడు. బాలీవుడ్ లో మరో రెండు సినిమాలకు పనిచేస్తున్నాడు. జీవి ఇంత బిజీగా ఉండటానికి మరో కారణం అతడు ట్యూన్లు త్వరగా ఇస్తాడని , దర్శక, నిర్మాతల సమయాన్ని వృద్ధా చేయడని అంటున్నారు. ఫేమస్ అయిన వారంతా ట్యూన్లు ఆలస్యం చేస్తున్నారనే అంతా జీవిని తీసుకుంటున్నారనే ప్రశంస దక్కించుకున్నాడు.



# ప్రభాస్- బన్నీతో కాదని అంటుందా?

డార్లింగ్ ప్రభాస్ లేదా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన నటించే అవకాశం వస్తే కాదనే దమ్ము ధైర్యం ఏ హీరోయిన్ కి అయినా ఉందా? ఆ ఇద్దరూ దేశంలోని అతి పెద్ద పాన్ ఇండియన్ స్టార్లుగా నిరూపిస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రముఖ బాలీవుడ్ కథానాయిక టాలీవుడ్ ఆఫర్లను తిరస్కరిస్తోందంటూ కథనాలు వైరల్ అవుతున్నాయి.తెలుగులో పలువురు స్టార్ డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు తనను సంప్రదించినా కానీ, ససేమిరా అనేస్తోందనేది ఈ పుకార్ల సారాంశం. తెలుగు పరిశ్రమను అవాయిడ్ చేసేందుకు పారితోషికం భారీగా పెంచేసి తనను సంప్రదించే దర్శకనిర్మాతలను భయపెడుతోందట. ఇదంతా ఎవరి గురించి అంటే.. సాహెూ ఫేం శ్రద్ధా కపూర్. ఈ అమ్మడు ఇటీవలే స్త్రీ 2లో నటించి బంపర్ హిట్ అందుకుంది. అందువల్ల బాలీవుడ్ లోనే వరుస అవకాశాలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అదే సమయంలో టాలీవుడ్ సహా పొరుగు భాషల నుంచి భారీ అవకాశాలొస్తున్నా వాటిని తిరస్కరిస్తోందని తెలుస్తోంది.నిజానికి సాహెూ చిత్రంలో నటించినప్పటికి శ్రద్ధాకు అంత సీన్ లేదు. అప్పట్లో శ్రద్ధా కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం సాహెూ మాత్రమే. సాహెూ ఆఫర్ కారణంగానే శ్రద్ధాకు పారితోషికం అమాంతం పెరిగింది. ఆ తర్వాత కూడా కొన్ని బ్లాక్ బస్టర్లలో నటించిన శ్రద్ధా అమాంతం పారితోషికాలు పెంచేసింది. ఇటీవలే విడుదలైన హారర్ థ్రిల్లర్ స్త్రీ 3తో మరో బంపర్ హిట్ అందుకున్న శ్రద్ధా ఇప్పుడు పారితోషికం విషయంలో చుక్కలు చూపిస్తోందట. అయితే టాలీవుడ్ నుంచి ప్రభాస్- బన్నీ- ఎన్టీఆర్- చరణ్ లాంటి పాన్ ఇండియా స్టార్లు ఆఫర్లు ఇస్తే ఈ తరహాలో జూమ్ చేయదని కూడా భావించాల్సి ఉంటుంది.



# కూలీలో.. ఆ మాట మరిచావా సందీప్?



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో ‘కూలీ’ సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. రజనీకాంత్ గత చిత్రం వేట్టయాన్ తీవ్రంగా నిరాశ పరచింది. దాంతో ఈ సినిమాపై ఆయన ఫ్యాన్స్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు. లోకేష్ గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ముఖ్యంగా లోకేష్ యూనివర్శ్ మూవీస్‌ని ఇష్టపడే వారు కూలీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఈ సినిమాలో భారీ స్టార్ కాస్ట్ ఉండగా మరో తెలుగు హీరోను ఈ సినిమాలో భాగస్వామ్యం చేయడం జరిగింది.రజనీకాంత్ కూలీ సినిమాలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సోబిన్ షాహిర్‌లు నటిస్తున్నారు. వీరు కాకుండా టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ సైతం కూలీలో కనిపించబోతున్నాడు. దర్శకుడు లోకేష్ కనగరాజ్, సందీప్ కిషన్‌లు మంచి స్నేహితులు. ఆ స్నేహంతోనే కూలీ సినిమాలో ముఖ్యమైన చిన్న పాత్ర కోసం లోకేష్ అడిగిన వెంటనే సందీప్ కిషన్ ఓకే చెప్పాడని తమిళ్ సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఆ విషయమై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే తమిళ్ మూవీ రాయన్‌తో సందీప్ కిషన్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.ధనుష్ స్వీయ దర్శకత్వంలో రూపొందించి నటించిన రాయన్ సినిమాలో సందీప్ కిషన్ కీలక పాత్రలో కనిపించాడు. ఆ సినిమా ప్రమోషన్ సమయంలో సందీప్ కిషన్ ఒక ఇంటర్వ్యూలో తాను సపోర్టింగ్ రోల్ చేయడం రాయన్‌తోనే చివరిసారి అంటూ చెప్పుకొచ్చారు. ఆ సినిమా తర్వాత వరుసగా హీరోగా మాత్రమే సినిమాలు చేస్తాను అంటూ చెప్పిన సందీప్ కిషన్ ఆ విషయాన్ని మరచిపోయాడో ఏమో కానీ ఇప్పుడు కూలీ సినిమాలో కీలక పాత్రను చేసేందుకు ఓకే చెప్పాడు అంటూ ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది. స్నేహితుడి కోసం సందీప్ తన మాటను పక్కన పెట్టి ఉంటాడు, అయినా కూలీ వంటి భారీ చిత్రంలో చిన్న పాత్ర దక్కినా చేయడం చాలా పెద్ద విషయం.లోకేష్ కనగరాజ్ దర్శకుడిగా చేసిన మొదటి సినిమా మానగరంలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు కొనసాగుతూ ఉన్నాయి. తనకు తమిళ్‌లో మంచి గుర్తింపు తెచ్చి పెట్టిన లోకేష్ కనగరాజ్ సినిమాలో నటించమని అడిగితే సందీప్ ఎలా కాదు అంటాడు. అందుకే మళ్లీ ఇతర హీరోల సినిమాల్లో నటించకూడదని రాయన్ సినిమా తర్వాత అనుకున్నప్పటికీ కూలీలో నటించేందుకు ఒప్పుకున్నాడు. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న కూలీ సినిమాలో సందీప్ కిషన్ సైతం జాయిన్ కావడంతో అంచనాలు, ఆసక్తి మరింతగా పెరిగాయి అనడంలో సందేహం లేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM